**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

నదులు కదలివచ్చు నరులదాహము దీర్చ
పండ్లనిచ్చుచెట్లు పరులకొరకె
పాలనిచ్చునంట పశువులెల్ల భువిన
పరులసేవనెపుడు మరువ బోకు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



# నీలగిరి ఎక్స్‌ప్రెస్

RNI - TELTEL/2023/87644

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 173 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 28-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


# స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు


## యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు



- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను -మిగతా 2 లో



## ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

- సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి
- గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన -మిగతా 2 లో



## కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

- వచ్చే ఎన్నికల్లో రేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురితో కేటీఆర్

హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ-చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. -మిగతా 2 లో



## సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు

- ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నాం
- డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడి

శ్రీనగర్,

లద్దాఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు-డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడించారు. లేహ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాంగ్‌చుక్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు- అనుమానిస్తున్న ఓ పాకిస్థానీ గూఢచారిని ఇటీవల అరెస్టు చేసినట్లు- చెప్పారు. సోనమ్ నిరసనల వీడియోలను ఆ వ్యక్తి పాకిస్థాన్‌కు పంపినట్లు-తెలిపారు. లద్దాఖ్‌లో చెలరేగిన హింస వెనుక వాంగ్‌చుక్ కీలక వ్యక్తి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటు-చేసుకున్న నిరసనలను ప్రస్తావించారు. ఆయన నేతృత్వంలో జరిగిన నిరసనల వీడియోలను పొరుగు దేశానికి రిపోర్ట్ చేస్తున్న ఓ పీఐవోను ఇటీ-వల అరెస్టు చేశాం. అదేవిధంగా వాంగ్‌చుక్ విదేశీ పర్యటనల్లో కొన్ని -మిగతా 2 లో

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్



- హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సీవి ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. -మిగతా 2 లో

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ


- ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,



ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను -మిగతా 2 లో


## యూపీ సీఎం వార్నింగ్



- మళ్లీ చెబుతున్నా.. అతిచేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు..
- అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

ఉత్తరప్రదేశ్ లో పలువురు ‘ఐ లవ్ మహమ్మద్ ఆందోళనల పేరుతో హింసాత్మక ఘటనలకు పాల్పడుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని వారికి పరోక్ష హెచ్చరికలు చేశారు. తాము అందరినీ గౌరవిస్తామని, కానీ అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోమని వార్నింగ్ ఇచ్చారు .‘అరాచకం ఆమోదయోగ్యం కాదు. మేం అందరినీ గౌరవిస్తాం. -మిగతా 2 లో




## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

### 31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

- 31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..
- సహాయక చర్యలకు ఆదేశం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

చెన్నై,

తమిళనాడులో ఘోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ -మిగతా 9 లో



## మూసీ ఉగ్రరూపం



### మహానగరంలో ముంచెత్తిన వరదలు

- అత్తాపూర్ నుంచి పురానాపూల్, చాదర్‌ఘాట్, మలక్‌పేట్, ముసారాంబాగ్ వరకు వరద ఉధృతి
- ఎంజీబీఎస్ వరకూ నీరు చేరి బస్‌స్టాండ్ పూర్తిగా మునిగిపోవడం ఇదే తొలిసారి
- సహాయక చర్యల్లో హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్ డ్రోన్ల ద్వారా ఆహార పంపిణీ
- 117 ఏళ్ల తర్వాత మళ్లీ మూసీ ప్రళయం
- చరిత్ర పునరావృతమా..?
- “నీలగిరి ఎక్స్ ప్రెస్ “ ఎక్స్ క్లూజివ్ “

హైదరాబాద్ సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

ప్రపంచంలోని అత్యంత మురికి నదుల్లో మూసీ నది ఒకటి. ఒకప్పుడు ఇది కూడా గోదావరి, కృష్ణా నదుల్లాగే ఎప్పుడూ నిండుగా నీటితో ఉండేది. కానీ కాలక్రమంలో అది మురుగు నీరు ప్రవహించే ఓ పిల్ల కాలువలా మారిపోయింది. కానీ నది ఎగువ ఉన్న ప్రాంతాల్లో కురిస్తున్న వర్షాలు ముంచెత్తితే మూసీ ఉప్పొంగుతోంది. మహానగారాన్నే ముంచేస్తోంది. ఎగువ కురుస్తున్న వర్షాలకు భాగ్యనగరం చిగురుటాకులా వణుకుతోంది. ప్రపంచంలోని అత్యంత మురికి నదుల్లో మూసీ నది ఒకటి. ఒకప్పుడు ఇది కూడా గోదావరి, కృష్ణా నదుల్లాగే ఎప్పుడూ నిండుగా నీటితో ఉండేది. కానీ కాలక్రమంలో అది మురుగు నీరు ప్రవహించే ఓ పిల్ల కాలువలా మారిపోయింది. కానీ నది ఎగువ ఉన్న ప్రాంతాల్లో కురిస్తున్న వర్షాలు ముంచెత్తితే మూసీ ఉప్పొంగుతోంది. మహానగారాన్నే ముంచేస్తోంది. కృష్ణానదికి ఉపనదిగా ఉన్న మూసీ.. -మిగతా 2 లో

## సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు

(మొదటి తరువాయి)

అనుమానాస్పదంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లో 'ది డాన్' నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్‌నూ సందర్శించారు. వాంగ్‌చుక్ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధులపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేంద్రం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య చర్చలను అడ్డుకునేందుకు ఆయన యత్నించారు. ఈ నెల 25న ఇరుపక్షాల మధ్య సమావేశం ఉందని తెలిసీ.. తన నిరాహార దీక్షను కొనసాగించారు. సమావేశానికి ఒక రోజు ముందు రెచ్చగొట్టే వీడియోలు, ప్రకటనలు చేశారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా యత్నించారు. ఇది హింసకు, మరణాలకు దారితీసింది' అని డీజీపీ జామ్వాల్ తెలిపారు. లద్దాఖ్ హింసలో విదేశీ కుట్ర జరిగిందంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా చేసిన ఆరోపణలపై డీజీపీ స్పందించారు. ఇటీ-వలి ఘటనల అనంతరం ముగ్గురు నేపాల్ పౌరులు బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరారని, మరికొందరి ప్రమేయం కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. మొత్తం 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. వారిలో దాదాపు 10-12 మందిని ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్నట్లు- చెప్పారు. లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు- పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమం ఇటీ-వల హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. నలుగురు మృతిచెందగా.. 90 మంది గాయపడ్డారు. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్‌ను శుక్రవారం జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ) కింద అరెస్టు చేసి వేరే ప్రాంతానికి తరలించారు. ఆయన అరెస్టును కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ప్రతిపక్షాలన్నీ ఖండించాయి.

## కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

(మొదటి తరువాయి)

కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు-కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమీషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు-న్నారని మాజీ మంత్రి కేటీ-ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎలాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు- తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహాన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

(మొదటి తరువాయి)

టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు-కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు- చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు- చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు- చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు- చోరీని అరికట్టాలని కోరారు. ఓటు- చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## యూపీ సీఎం వార్నింగ్

(మొదటి తరువాయి)



మేం అందరికీ భద్రత కల్పిస్తాం. కానీ కొందరు భద్రతకు భంగం కలిగించే సాహసం చేస్తున్నారు. అమాయక పౌరులపై దాడులకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా తగిన చర్యలు తీసుకుంటాం' అని యోగీ అదిత్యనాథ్ వ్యాఖ్యానించారు.పండుగలు, సంబరాల సందర్భంగా సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదని యోగీ అన్నారు. 'పండుగలు, సంబరాల సందర్భంగా మంచి వాతావరణాన్ని చెడగొట్టడం ఆమోదయోగ్యం కాదు. నేను మళ్లీ చెబుతున్నా.. ఎవరైనా రోడ్లపైకి వచ్చి అల్లర్లను సృష్టిస్తే వాళ్లు అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదు' అని హెచ్చరించారు.

# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి. ఇది యుద్ధ చర్యతో సమానం. కశ్మీర్ సహా అన్ని వివాదాస్పద అంశాలపై భారత్‌తో సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదాన్ని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని తెలిపారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు

(మొదటి తరువాయి)

ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు



వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు- నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు- స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# మూసీ ఉగ్రరూపం

(మొదటి తరువాయి)

వికారాబాద్‌లోని అనంతగిరి కొండల్లో పుడుతుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల గుండా ప్రవహిస్తూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. అయితే చానాళ్ళకు పశ్చిమ హైదరాబాద్‌ను మూసీ వరద ముంచెత్తింది. అత్తాపూర్ మొదలుకుని , పురానాపూల్.. మీదుగా చాదర్‌ఘాట్ దగ్గర మూసీ మహొగ్రరూపం దాల్చింది. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయింది. దీంతో హైదరాబాద్-విజయవాడ మధ్య వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మూసీ ఉధృతితో పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సిబ్బంది రంగంలోకి దిగింది. చాదర్‌ఘాట్, మలక్‌పేట్, మూసారాంబాగ్ దగ్గర వరదల్లో చిక్కుకున్న బాధితులకు డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ చేశారు. కొన్ని దశాబ్దాల తర్వాత ఈస్థాయిలో మూసీ ఉప్పొంగడానికి కారణం అనంతగిరి కొండలున్న వికారాబాద్‌తో పాటు పరిగి ప్రాంతాల్లో భారీ వర్షాలు పడటమే అని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతానికి ముప్పుతప్పలేదు. ఇంకా ప్రమాదకర స్థాయిలోనే ఉంది మూసీ ప్రవాహం. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో మూసీ ఇంతలా ఉగ్రరూపం దాల్చింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మూసీ నదికి వరద పోటెత్తింది. వికారాబాద్ జిల్లాలో శుక్రవారం (సెప్టెంబర్ 26) ఒక్కరోజే 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్, తాండూరు, పరిగి నుంచి మూసీకి పోటెత్తుతోంది వరద. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జంట జలాశయాల వరద కూడా దీనికి తోడైంది. నలువైపుల నుంచి వస్తున్న వరద నీటితో మూసీ మహొగ్రరూపం దాల్చింది. పై నుంచి వరదతో జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీలోకి నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దీంతో పురానాపూల్, ఎంజీ బస్ స్టేషన్, చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ ప్రాంతాల్లో మూసీ ఉగ్రరూపం దాల్చింది మూసీ నది మహొగ్రరూపం దాల్చడానికి అసలు కారణం ఎగువన కురుస్తున్న వర్షాలు. వికారాబాద్ జిల్లాలో15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్, తాండూరు, పరిగి నుంచి మూసీకి వరద పోటెత్తుతోంది. అక్కడ నుంచి మూసీ ప్రవాహం హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లోకి భారీగా చేరుకుంటోంది. జంట జలాశయాల నుంచి మూసీలోకి నీటిని విడుదల చేయడంతో పురానాపూల్ దగ్గర మూసీ మహొగ్రరూపం దాల్చింది. పురానాపూల్ శివాలయం, శ్మశాన వాటిక, బాపు ఘాట్ నీట మునిగింది. అక్కడ నుంచి (ఎంజీబీఎస్) దగ్గరికి ఉధృతంగా కొనసాగుతోంది వరద. ముసారాబాగ్ బ్రిడ్జి దగ్గర 10 అడుగుల మేర వరద ప్రవాహం కొనసాగుతోంది. పాత బ్రిడ్జి నీటిలో పూర్తిగా మునిగింది. బ్రిడ్జి పరిసర కాలనీలు నీటమునిగాయి. ముసారాంబాగ్ నుంచి వరద మూసీ ప్రవాహం నల్గొండ వైపు కొనసాగుతోంది. ఛాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద వరద పోటెత్తి భయంకరంగా పెరిగి, రోడ్లు, కాలీనలు నీట మునిగిపోయాయి. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) దగ్గర ప్రవాహం భయానకంగా మారింది. వేల మంది ప్రయాణికులు గమ్య స్థానాలకు చేరకునేందుకు ఎదురుచూస్తుండగా.. ఒక్కసారిగా బస్టాండ్ లోకి నీరు వచ్చేసింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై బస్సులు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. రాత్రంతా ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది రెస్క్యూ పనులు కొనసాగిస్తూ.. తాళ్ల సాయంతో ప్రయాణికులను ఒడ్డుకు చేర్చారు. నగరీకరణతో జంట నగరాల్లో భవనాల నిర్మాణం పెరిగింది. ఇళ్లలో నుంచి వచ్చే నీరు మూసీలో కలుస్తోంది. 2022లో ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన నదుల్లో మూసీ 22వ స్థానంలో ఉంది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సంకల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మూసీ పొడవునా 55 కిలోమీటర్ల పరిధిలో 10,600 కట్టడాలను గుర్తించింది. అనంతగిరి కొండల నుంచి వరద ప్రవాహానికి తోడు, జంటజలాశయాలు నిండటంతో మూసీని ఈ స్థాయిలో వరద ముంచెత్తిందని అధికారులు తెలిపారు. మూసీ ప్రమాద స్థాయిలో ప్రవహించడం కొత్తేం కాదు. కానీ ఎంజీబీఎస్‌నే ముంచెత్తేంత వరద మాత్రం ఇదే తొలిసారి. 1908 సెప్టెంబరు 28 వరదలు సృష్టించిన బీభత్సంతో ఇలాంటి విపత్తులను నివారించేందుకు జంట జలాశయాలను అందుబాటులోకి తెచ్చారు. దీంతో మూసీ వరదల ప్రభావం కొంత తగ్గుముఖం పట్టింది. 117 ఏళ్ల క్రితం 1908లో హైదరాబాద్ నగరాన్ని మూసీ ముంచెత్తింది. 1908 సెప్టెంబరు 28న మూసీ ప్రళయం సృష్టించింది. నిజాం హయాంలోనే నగరం అతలాకుతలం అయ్యింది. అప్పటి వరదల్లో 15 వేల మంది మరణించారు. 1912లో నిజాం చొరవతో సిటీ ఇంప్రూవ్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. మూసీ వరదను నియంత్రించేందుకు 1920లో ఉస్మాన్‌సాగర్ ఆనకట్ట నిర్మాణం చేపట్టారు. 1927లో హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ నిర్మించారు. అయితే, ఇప్పుడు మూసీ అక్రమణలు, అర్బనైజేషన్ కారణంగా సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. ఆక్రమణలతో కుచించుకుపోయిన మూసీ మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.

## 2025 సెప్టెంబర్ 28, ఆదివారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**

ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం

**తిథిః**

షష్ఠి: Sep 27 12:04 PM Sep 28 2:27 PM

సప్తమి: Sep 28 2:27 PM Sep 29 4:32 PM

**నక్షత్రం**

జ్యేష్ఠ: Sep 28 1:08 AM Sep 29 3:54 PM

మూల: ప్రారంభం Sep 29 3:54 AM

**శుభ సమయాలు**

బ్రహ్మ ముహూర్తం: 4:33 - 5:21 AM

అభిజిత్ ముహూర్తం: 11:42 AM - 12:30 PM

అమృతకాలం: 6:04 PM - 7:51 PM

**అశుభ సమయాలు**

రాహుకాలం: 4:34 - 6:03 PM

యమగండం: 12:06 - 1:36 PM

గులికా: 3:05 - 4:34 PM

దుర్ముహూర్తం: 4:28 - 5:16 PM

వర్జ్యం: 7:23-9:10AM

# అక్టోబర్ 12న "2కే రన్"

- మత్తు, బెట్టింగ్లకు వ్యతిరేకంగా యువతకు అవగాహన
- పీపీఎస్‌సీపీ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమానికి శివసేన రెడ్డికి ఆహ్వానం




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం పట్టణంలో అక్టోబర్ 12న "మత్తు పదార్థాలు, బెట్టింగ్" వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు 2కే రన్ నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమాన్ని వేధికా పర్యావరణ పరిరక్షణ సమితి చెట్టు అమ్మ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డికి పీపీఎస్‌సీపీ అధ్యక్షుడు నరేష్ దండు ఆహ్వానం అందజేయగా, చైర్మన్ శివసేన రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ శైలేందర్ చాకలి మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా పీపీఎస్‌సీపీ నిర్వహిస్తున్న పర్యావరణ, సామాజిక కార్యక్రమాలు ప్రశంసనీయం. మేము ఎప్పటికీ అండగా ఉంటాం" అని తెలిపారు. ఈ 2కే రన్ ద్వారా యువతలో మత్తు పదార్థాల వినియోగం, బెట్టింగ్ వ్యసనాలపై అవగాహన పెంచే దిశగా నిర్వాహకులు కృషి చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రాధాన్యతనిచ్చే ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలవనుంది.

# లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం



**ఎలిగేడు, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం లో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు . ఆలయ పండితుడు సుజిత్ వేదమంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు చేశారు. కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా నిలిచే దుర్గామాత కృప వల్ల పిల్లాపాపలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పలువురు తెలిపారు. అనంతరం గ్యాజంగి శంకరయ్య ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా రంజిత్ రెడ్డి



**ఎలిగేడు, సెప్టెంబర్ 27:( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండలంలోని బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గాదే రంజిత్ రెడ్డి బిజెపి పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలకు, అనుగుణంగా పనిచేస్తూ బిజెపి బలోపేతానికి తన వంతుగా చేసిన కృషిని గుర్తించి మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో పార్టీ తీసుకునే నిర్ణయాలకు, సిద్ధాంతాలకు, ఆదర్శాలకు, అనుగుణంగా క్రమశిక్షణతో పని చేస్తానన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ పల్లె పల్లెకు పార్టీని తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి ,జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవ్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నాటిమొండికుంట నేడులక్ష్మీకుంట


## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,సెప్టెంబర్ 27( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రీనివాసపూర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని చిన్న చెరువు "మొండికుంట" గతంలో నిరుపయోగంగా ఉండేది. అయితే మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రణాళికతో, నాటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ సహకారంతో ఈ కుంటను ఆధునీకరించి "లక్ష్మీకుంట"గా అభివృద్ధి చేశామని శనివారం లక్ష్మి కుంట ను సందర్శించిన సందర్భంగా అన్నారు.
ఈరోజు సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువు అలుగు పారుతున్న సందర్భంలో రైతులు, బి.ఆర్.ఎస్ నాయకుల ఆహ్వానం మేరకు నిరంజన్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ లక్ష్మీకుంట చెరువును చేరుకొని గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**



"రైతుల అభ్యర్థన మేరకు ఈ చెరువును ఆధునీకరించాము. దాదాపు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈదుల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా రెండు సంవత్సరాలు నీరు నింపడం జరిగింది. ఈ ఏడాది వర్షాలు కురిసి సహజంగానే నిండిపోవడం సంతోషకరం. దీని వలన సుమారు 400 బోర్లు రీఛార్జ్ అవుతూ, 650 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అదేవిధంగా ఫారెస్ట్‌లోని కుందేలు, నెమళ్లు, దుప్పులు వంటి అటవీ జంతువులకు నీటి సౌకర్యం కలుగుతోంది" అని తెలిపారు.
రైతులు, నాయకులు ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, కె. మాణిక్యం, గంధం పరంజ్యోతి, దేవర్ల నరసింహ, చిట్యాల రాము, బాలకిష్టి, బాబు నాయక్, భరత్, సిరివాటి శంకర్, ఎల్లస్వామి, సేవ్యా నాయక్, కంచ నిరంజన్, శరత్ బాబు, పాసుల సురేష్, పోలికల సుధాకర్, జానంపేట శ్రీను, బాగ్యరాజు, విజయ్ సాగర్, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, కరుణాకర్, మునికుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడు జడ్పీటిసి బరిలో మహేశ్వర్ రావు.



**ఎలిగేడు, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల పరిధిలోని 12 గ్రామాలకు జడ్పీటిసిగా బరిలో దిగేందుకు కొక్కిరాల మహేశ్వర్ రావు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రధాన అనుచరులతో మంతనాలు సాగించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపులో ఎలిగేడు జడ్పీటిసి స్థానం జనరల్ అయిందని జోరుగా ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో దిగేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఆయన ధూళికట్ట పిఎసిఎస్ చైర్మన్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ డైరెక్టర్ గా ప్రజలకు సేవ చేశారు. 30 సంవత్సరాలు రాజకీయ అనుభవం వివాదరహితుడిగా మృదు స్వభావిగా మంచి పేరు ఉండడం తో అతని గెలుపుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడం కాస్త కలిసి వస్తుందని చెప్పవచ్చు. వివిధ సామాజిక వర్గాల్లో కుల సంఘాలు, యూత్, మహిళా ఓటర్లు ఆయనపై మంచి అభిప్రాయం కలిగి ఉన్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసిన ఆయన మద్దతుదారులు ఎక్కువగానే ఉంటారు. దీంతో ఎలిగేడు జడ్పీటిసి స్థానం ఆయన గెలుచుకోవడం సులభతరమే అని భావిస్తున్నారు.

# ముదిగొండలోపోషణ మాసకార్యక్రమం



**దేవరకొండ,సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ మండలం, ముదిగొండ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓఅనురాధ, గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారము ,ఆహార పదార్థాలు చిరుధాన్యాలు, సిరి ధాన్యాలు, మునగా కరివేపాకు, అంగన్వాడి కేంద్రం నందు అందించే ఆరోగ్య లక్ష్మీ భోజనం, రోజు గుడ్డు ,పాలు, ఆకుకూరలు, తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తెలియపరిచారు. బాలింతలు సమతుల్యఆహారం తీసుకుంటేనే బిడ్డకు సరిపడు పాలు ఇచ్చే అవకాశం ఉంటుందని ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం అందించాలని తెలియపరిచారు, తల్లులచే పోషణ మాసం ప్రతిజ్ఞ, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సూపర్వైజర్ డి చిట్టెమ్మ ,అంగన్వాడీ టీచర్స్ విజిత ,రమణ, శాంతాబాయి, పద్మ ,జయలక్ష్మి, మరియు తల్లులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత



**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ఇందిరా చౌక్‌లో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పులి ఆంజనేయులు గౌడ్, బోనాల శ్రీనివాస్, వెలిచాల రాజేందర్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో బీసీలకు చారిత్రక రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రజాపాలన విజయ చిహ్నం" అని నేతలు పేర్కొన్నారు. జీవో నెంబర్ 3 ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం, సామాజిక న్యాయం, సాధికారత, అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న సాహసోపేత నిర్ణయమని అభినందించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# కొండపాక మండలంలో ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు

**కొండపాక, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయంలో ఈరోజు అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించబడింది. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి, ఎంపీపీ ఎన్నికల రిజర్వేషన్లను గ్రామాల వారిగా ఖరారు చేయడం జరిగింది. కొండపాక ఎంపీపీ – జనరల్, జడ్పీటిసి – జనరల్ మహిళ కేటాయింపులు అధికారికంగా ప్రకటించబడ్డాయి. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ గారు పాల్గొని, రిజర్వేషన్ల వివరాలను వెల్లడించారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రక్రియకు నేటితో ముగింపు లభించడంతో, ఆశావాహుల్లో కొందరికి నిరాశ, మరికొందరికి ఉత్సాహం నెలకొంది. పండగ సమయానికి రిజర్వేషన్లు ఖరారవ్వడంతో, బతుకమ్మ మరియు దసరా పండుగల సందర్భంగా గ్రామాలకు వచ్చిన ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు రాజకీయ పార్టీలవారి నుంచి ప్రారంభమయ్యాయి.

# జీవో 317 బాధితుల ముందస్తు అరెస్టులు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో జీవో 317 బాధితులపై పోలీసులు చేపట్టిన ముందస్తు అరెస్టులు తీవ్ర విమర్శలకు దారితీశాయి. పండుగ పూట ప్రభుత్వ ఉపాధ్యాయులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం పట్ల పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బూట్ల రాజామల్లయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ ఎదుట శనివారం ధర్నాకు పిలుపునిచ్చిన జీవో 317 బాధితులను, ఆందోళనకు ముందే హుస్నాబాద్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. స్థానికత ఆధారంగా బదిలీ చేయాలన్న డిమాండ్‌తో ఉద్యమిస్తున్న ఉపాధ్యాయులను ఇలా ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని రాజామల్లయ్య గారు పేర్కొన్నారు. జీవో 317 ద్వారా బదిలీ కాకుండా, డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ప్రభుత్వానికి వినిపించేందుకు శాంతియుతంగా ధర్నాకు సిద్ధమవుతున్నారు. అలాంటి వారిని పండుగ రోజున అరెస్టు చేయడం బాధాకరం. ఇటీవల విడుదలైన జీవో 190 ప్రకారం, ఇలాంటి అరెస్టులకు ఎలాంటి న్యాయబద్ధత లేదు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు మానుకోవాలని పోలీసు శాఖకు సూచిస్తున్నాం," అని ఆయన అన్నారు. అరెస్టైన వారిలో కక్కెర్ల రవిందర్, కాయిత శ్రీనివాస్ రెడ్డి, అయిల బాలకిషన్ వంటి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ ఘటనపై పీఆర్టీయూ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

### -దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



**దేవరకొండ సెప్టెంబర్ 27. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శనివారం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు విద్యార్థులు కలిసి దేవరకొండ ఖిల్లాను సందర్శించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ పర్యాటక స్థలాలను కాపాడుకోవాలని వాటి గురించి విద్యార్థులకు తెలియజేయాలని, యువత తెలుసుకోవాలని అన్నారు. దేవరకొండ ఖిల్లాకు ఎంతో ప్రాధాన్యత చరిత్ర ఉన్నదని. ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న జరుపుకుంటారు. 1980 నుండి యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వేడుకలు నిర్వహిస్తోంది. 1970లో యు ఎన్ డబ్ల్యు టి ఓ శాసనాలు ఆమోదించబడిన రోజున ఈ తేదీని ఎంపిక చేశారు, ఇది ప్రపంచ పర్యాటక రంగంలో ఒక మైలురాయిగా భావిస్తారు. ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం అంతర్జాతీయ సమాజంలో పర్యాటక పాత్రపై అవగాహన పెంచడం అని అన్నారు. అలాగే దేవరకొండ నియోజకవర్గంలో పర్యాటక స్థలాలు దేవరకొండ ఖిల్లా, డిండి, దేవర్ చర్ల గుడి, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, వైజాగ్ కాలనీ, బుగ్ర గుహాలు, ఇంక ఎన్నో పర్యాటక స్థలాలు గల కొండ దేవరకొండ, వీటిని అభివృద్ధిలో కి తీసుకురావా లని సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాల్లా శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, పిజే శాంసన్, కరాటే మాస్టర్స్ చైతన్య, గోపి, పృథ్వి, పవన్ , చంద్రశేఖర్ ,లక్ష్మణ్ ,అతి రామ్ ,యాదయ్య, రాజు, శ్రీను, మురళి, మణి క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్పుల తండా గ్రామ రోడ్డు సమస్యపై వినతి పత్రం సమర్పణ



**మాడుగుల, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం పరిధిలోని జర్పుల తండా గ్రామ ప్రజలు రోడ్డు సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నారు. మంగ్తా తండా నుంచి అర్కపల్లి వరకు ఉన్న రహదారి గుంతలు గుంతలుగా ఉండి, ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ, సంబంధిత రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని జిల్లా అదనపు కలెక్టర్ గారికి ఈరోజు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ నేతృత్వంలో బాలు నాయక్, మదీనా నాయక్, జైపాల్ నాయక్, జంగు నాయక్, రాజశేఖర్, రాజ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల తరఫున వారు రహదారి పరిస్థితిని వివరించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా ఘన నివాళి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచిన తొలి తరం ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవనంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ పద్మశాలి సంఘం కన్వీనర్ పున్నారాములు, నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లల మర్రి రవికుమార్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహానుభావుడని, కులాలకు మతాలకు అతీతంగా ఉద్యమాన్ని నడిపిన గొప్ప నాయకుడని కొనియాడారు. ముల్కీ నిబంధనల ప్రకారం స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలన్న నినాదాన్ని ముందుంచిన వ్యక్తిగా ఆయనను గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కార్యాలయ అవసరాల కోసం తన స్వగృహాన్ని అందించిన మాజీ మంత్రిగా ఆయన సేవలను గుర్తుచేశారు. వారి ఆశయ సాధనకు ఐకమత్యంగా ఉండి, సమాజం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపోలు సత్యనారాయణ, రావిరాల ప్రకాష్, దువ్వ చంద్రశేఖర్, కొంగరి మహేష్, నక్క సత్యం, తిరుపతయ్య, ఉన్న దయాకర్, సోమ లోకనాథం, వి. రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



**దేవరకొండ సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో స్థానిక కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు .ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి,మలి దశ ఉద్యమాల్లో తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడినటువంటి మహోన్నతమైన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈయన ఆశయ సాధన కోసం బీసీ,ఎస్సీ, ఎస్టీ బహుజన కులాల వారు అందరూ ఐక్యమై రాజ్యాధికారం కోసం ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళి, పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, లావుడియా భాష నాయక్, దామెర శాంసన్, రెడ్డి యాదయ్య,గడ్డం బిక్షమయ్య, అప్పం వీరయ్య, పెరికేటి శ్రీనివాసచారి , నల్లగాసు సత్తయ్యయాదవ్, భీమగొని శివ గౌడ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఐటీఐకు ఆధునిక హంగులు





### యువతకు ఉపాధి అవకాశాల కల్పన

**డిండి, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: పేద కుటుంబాల భవితవ్యాన్ని మెరుగుపరిచే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం విద్యావ్యవస్థను ఆధునీకీకరిస్తూ, ఉపాధి అవకాశాలను విస్తరిస్తోంది. ఈ దిశగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టాటా టెక్నాలజీ సంస్థ సహకారంతో నిర్మించిన "అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్" భవనాన్ని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నేటి ఆధునిక యుగానికి అనుగుణంగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. పాతతరం ఐటీఐలకు కొత్త రూపు ఇచ్చే దిశగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను రూపొందించాం. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా 65 కేంద్రాలు ప్రారంభించబడ్డాయి," అని తెలిపారు. డిండి మండల కేంద్రానికి మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**దుర్గామాత దర్శనంతో ఆధ్యాత్మికతకు అంకితం**

అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, టిజిఐఐసి మేనేజర్ ప్రకాశం, తహసిల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, కాలేజీ ప్రిన్సిపాల్ రాధాకృష్ణతో పాటు దొంతినేని వేంకటేశ్వరరావు, జర్పుల లక్ష్మీ తిరుపతి, ఏంఎంకలీం, భాదమోని శ్రీనివాస్ గౌడ్, గడ్డమీది సాయి, రేఖ్యానాయక్, మాగాని భాస్కర్, నితిన్, కొండల్ తదితర మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ కాత్యాయనీ దేవిగా రాజరాజేశ్వరి అమ్మవారి దర్శనం

### తల్లోజు ఆచారికి ఘన స్వాగతం

**ఆమనగల్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ పట్టణంలోని భక్త మార్కండేయ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి శ్రీ కాత్యాయనీ దేవిగా అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చారు. కోట అనిత -రాజేష్ దంపతులు, గుర్రం శైలజ -రామకృష్ణ దంపతులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారికి ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ, జగదీష్ శర్మతో కలిసి పద్మశాలి సంఘం



నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం, కోశాధికారి గాజుల సత్యరాములు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకు రవి, కార్యదర్శి గుద్దేటి మహేష్ నేత, మహిళా సంఘం అధ్యక్షురాలు అప్పం అలివేలు తదితరులు పాల్గొన్నారు. అలాగే, మాజీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, అప్పం శ్రీను, ఎంగలి యాదగిరి, మసున గిరి, గాజుల శ్రీను, మసున మురళీధర్, ఎంగలి ప్రసాద్, ఎంగలి శ్రీధర్, గుర్రం భద్రయ్య, గుద్దేటి నిరంజన్, చిలివేరి వాసు, వనం యాదయ్య, కోట అశోక్, పాలది శ్రీను, కోట రాఘవేందర్, చెరుకు యాదయ్య, కోట నారాయణ, చెరుకు తిరుమలేష్, సిరందాసు గోపి, కోట వివేక్, గుజ్జరి ప్రవీణ్, గుర్రం సురేష్, అరుగొండ మధు, బావాండ్ల శంకర్, సిరందాసు నగేష్, గోలి శ్రీను, మసున శ్రీను, పున్న శ్రీను, బావాండ్ల రమేష్, గుద్దేటి శివతో పాటు మహిళలు, భక్తులు, పద్మశాలి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన బీజేపీ నేతలు

### ప్రభుత్వాల వైఫల్యమే ముంపుకు కారణం"- శ్రీరాములు

**గుర్రంగూడ, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడ గ్రామంలో భారీ వర్షాలకు ముంపు ఏర్పడిన కాలనీలను బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారు పర్యటించారు. సాయి దుర్గా, బృందావన్, పంచాయతీరాజ్, శ్రీనివాసపురం, గడ్డం ఎన్క్లేవ్, ఆదిత్య నగర్ కాలనీల్లో ప్రజలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. "నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ప్రతి వర్షాకాలంలో ప్రజలు బాధపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.
బదంగ్ పేట్ కమిషనర్ సరస్వతిని ఫోన్ ద్వారా సంప్రదించి శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ పర్యటనలో బీజేపీ జిల్లా, కార్పొరేషన్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# జపమాలలతో ఆరవ రోజు అలంకరణ



**కరీంనగర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రకాశం గంజిలోని రాచర్ల శ్రీదేవి-రమేష్ కుటుంబం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రతినిత్యం వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో అమ్మవారిని ఆరాధిస్తూ, భక్తుల మనసులను ఆకట్టుకుంటున్నారు. ఆరవ రోజు సందర్భంగా, జపమాలలతో చేసిన అలంకరణ విశేషంగా ఆకర్షించింది. అద్భుతమైన సృజనతో, భక్తిభావనతో చేసిన ఈ అలంకరణ భక్తుల హృదయాలను హరిస్తోంది. జపమాలల వినియోగం ద్వారా అమ్మవారి మహిమను ప్రతిబింబించేలా అలంకరణను తీర్చిదిద్దారు. నిత్య కార్యక్రమాల్లో భాగంగా, సాయంత్రం నామ సంకీర్తనాచార్య బ్రహ్మశ్రీ కొడకండ్ల రాధాకృష్ణ శర్మ గారి నేతృత్వంలో నిర్వహించిన భగవన్నామ విభావరి పలువురు భక్తులను ముగ్ధులను చేసింది. సంకీర్తన ధ్వనులతో పరిసరాలు పుణ్యమయంగా మారాయి. "దేవి కృపాకటాక్షంతో నిత్యం నూతనోత్తేజంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం" అని నిర్వాహకులు శ్రీదేవి, రమేష్‌లు తెలిపారు.

# దసరా స్పోర్ట్స్ క్యాంప్‌కి యువత స్పందన





**తలకొండపల్లి, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తలకొండపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో దసరా సందర్భంగా ప్రత్యేక స్పోర్ట్స్ క్యాంప్ ప్రారంభమైంది. వాలీబాల్ కోచ్ పీఈటి దుర్గపురం పాండు సార్, కబడ్డీ కోచ్ పెరుమాండ్ల శ్రీశైలం (బబ్లు) ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తున్నారు. 'వ్యాయామమే సర్వరోగ నివారణ" అంటూ యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ తల్లిదండ్రులను పిల్లలను ఆటలవైపు ప్రోత్సహించాలని కోరారు. ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం, ఆటలు తప్పనిసరి అని సూచించారు.

# సైదాపూర్ ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ




**సైదాపూర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ గారు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు గారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక, అవుట్ పేషెంట్ రిజిస్టర్లు, NCD క్లినిక్ రికార్డులు పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి, ఉచితంగా అందుతున్న షుగర్, బీపీ మందుల వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించారు. ఫార్మసీ స్టోర్‌లో సీజనల్ మందుల నిల్వలు, ఆరోగ్య మహిళ రీస్క్రీనింగ్, ప్రసూతి గది పరిశుభ్రత, అత్యవసర మందుల లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. సిజేరియన్ కాన్పులపై అవగాహన, సాధారణ డెలివరీల ప్రోత్సాహం, కేంద్ర పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్, ఇతర వైద్యులు, స్టాఫ్ పాల్గొన్నారు.

# వనపర్తిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

## టాటా కంపెనీలో ఉద్యోగాలకు హామీ- చిన్నారెడ్డి



**వనపర్తి సెప్టెంబర్ 27( నీలగిరి ఎక్స్ ప్రెస్)::**

వనపర్తి జిల్లా రాజపేట సమీపంలో శనివారం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కలిసి సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ – రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వనపర్తిలో తాను విద్యనభ్యసించిన అనుభవం వల్ల, మొదటి విడతలోనే ఇక్కడ సెంటర్ ఏర్పాటు చేయబడిందని గుర్తుచేశారు. డిసెంబర్ 3న ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు సంస్కరణలు చేపట్టినట్టు వివరించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ "మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో వనపర్తికి ఐటీఐని మంజూరు చేయించుకున్నాం. 2014లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాజపేటలో ఐటీఐ నిర్మాణం పూర్తి చేయించాం. ఇప్పుడు ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను టాటా కంపెనీ ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తోంది. టాటా మోటార్స్ ఉత్పత్తులు నాణ్యతకు ప్రతీకలు. ఇక్కడ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు టాటా కంపెనీలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నాం. గతంలో ఐటీఐ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల కోసం తిరగాల్సి వచ్చేది. ఇకపై అలాంటి పరిస్థితి ఉండదు. ఈ సెంటర్లు విద్యార్థులకు భవిష్యత్తు హామీ ఇస్తాయి," అని అన్నారు. వనపర్తి ఏటీసీ సెంటర్‌ను రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉద్యోగాల్లో స్థిరపడిన తర్వాత జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేసిన ఇంజనీర్ అనిల్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఏటీసీ సెంటర్‌ను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, రాష్ట్ర మైనార్టీ నాయకుడు కమర్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ, పెంటన్న యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు దేశ చరిత్రలో తలమానికం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 దేశ చరిత్రలోనే తలమానికమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ – బీసీల అధిక జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వమే సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "భారత్ జో డో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ, కామారెడ్డి సభలో సోనియా గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ఉన్నత స్థాయిలో తీసుకున్న నిర్ణయం," అని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడానికి బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు కుట్రలకు పాల్పడుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ నుంచి పార్లమెంటుకు వెళ్లిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు కూడా బీసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. "బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని ప్రజలు చూపించాలి," అని హెచ్చరించారు. '2011 జనాభా లెక్కల ఆధారంగా కులగణ సర్వే చేసి, పొరపాటు లేకుండా రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. తమిళనాడు తప్ప మిగతా రాష్ట్రాలలో ఎక్కడా ఇంత పెద్ద స్థాయిలో రిజర్వేషన్ లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యం అవుతుందని మరోసారి రుజువైంది," అని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ఆయన పిలుపునిచ్చారు. బీసీ కుల సంఘాలు ఐక్యంగా ఉండి, కొన్ని వర్గాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యుగేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవికిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాశం నరసింహారావుకి ఘన సన్మానం



**మహేశ్వరం, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మహేశ్వరం మండలంలోని రావిరాల గ్రామం జన్నగూడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మత్స్యకారుల రాష్ట్ర సెక్రెటరీ పాశం నరసింహారావు గారిని ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గొనెముని శివశంకర్ ముదిరాజ్ గారు ప్రత్యేక పూజల అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు "నరసింహారావు గారిపై భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి. మత్స్యకారుల హక్కుల పరిరక్షణలో ఆయనకు మరింత ఉన్నత పదవులు కలగాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిట్టల శ్రీశైలం, ఉప్పునూతల యాదయ్య పంతులు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, మునగని నవీన్, ఎరుకల సహదేవ్ లాలయ్య, తుల సురేష్ గౌడ్, కందికంటి బాబు, గొనెముని శ్రీకాంత్, దొండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులపై దాడి

## కమిషనర్ పరామర్శ



**బహదూర్‌పల్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: బహదూర్‌పల్లిలో విధి నిర్వహణలో ఉన్న దుండిగల్ మునిసిపల్ పారిశుధ్య కార్మికులు రోడ్డుపై చెత్త వేయవద్దని సూచించగా, చాయ్ కేఫ్ యజమాని శ్యామ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో దుడ్డు సురేందర్, దుడ్డు బాలమణి, కొమ్ము వెంకటమ్మ గాయపడ్డారు. మునిసిపల్ అధికారులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాయపడిన కార్మికులను కమిషనర్ శ్రీ ఎన్. వెంకటేశ్వర నాయక్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

# వికసిత్ భారత్‌లో యువత పాత్ర కీలకం

## - బండి సంజయ్




**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్**

: కరీంనగర్ మహాశక్తి ఆలయంలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమ గోడ ప్రతిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "దేశ భవిష్యత్ యువత చేతిలో ఉంది. వికసిత్ భారత్ నిర్మాణానికి యువత ఒక్కతాటిపైకి రావాలి" అని పిలుపునిచ్చారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక స్పూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. 2047 నాటికి భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని మోడీ ముందుకు సాగుతున్నారని తెలిపారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ క్విజ్ లో యువత పాల్గొనాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రధానిని కలిసే అవకాశం, జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో వాగ్దేవి కళాశాలలో నిర్వహించే వికసిత్ భారత్ సదస్సుకు హాజరవుతానని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ప్రొఫెసర్ మొహమ్మద్ ఆజమ్, విద్యార్థులను అభినందించిన బండి సంజయ్, బిజెపి నాయకులు గుంజేటి శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రూప్-1 ఫలితాల్లో ఫణి రాజ్ నాయక్‌కు 64వ ర్యాంక్



**మాడుగుల, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలంలోని జైరాం తండా గ్రామపంచాయతీకి చెందిన వద్త్యవత్ ఫణి రాజ్ నాయక్ గ్రూప్-1 ఫలితాల్లో 64వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ హోదా పొందారు. తండ్రి దేవిలాల్ నాయక్, తల్లి నీల బాయి దంపతుల కుమారుడైన ఫణి రాజ్, గతంలో ఐఓసీఎల్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా ఒడిశా భువనేశ్వరంలో సేవలందించారు. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సభ్యులు అభినందనలు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం

**- మండ్ల దేవన్న నాయుడు**



**వనపర్తి,సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ జీఓ వల్ల వెనుకబడిన వర్గాల కల నెరవేరిందని అన్నారు. ఈ నిర్ణయానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాలు, పార్టీలు సహకరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు కందుకూరుకి సీఎం రాక

**ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం: కేఎల్ఆర్**



**కందుకూర్,సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరాన్ పేటలో ఫ్యూచర్ సిటీలో భూమిపూజ, శిలాఫలకం ఆవిష్కరణకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రేపు ముఖ్యమంత్రి పాల్గొనే స్థలాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. మామిడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారు సహా కాంగ్రెస్ నాయకులు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరం మార్చుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.

# పేదలకు చేరువవుతున్న సంక్షేమం

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**




**శంకరపట్నం, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శంకరపట్నం రైతు వేదికలో 81 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు"పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, ఎల్వోసీ వంటి పథకాల ద్వారా నిరుపేదలకు సాయం అందిస్తున్నామని, గత బీఆర్ఎస్ హయాంలో గూడు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేయలేకపోయినదని విమర్శించారు. ఇప్పటి వరకు రైతు భరోసా కింద 9,000 కోట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీలేని రుణాలు అందజేస్తోందన్నారు. 'ప్రతి పని మానవీయ కోణంలో ఆలోచించి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, చాకలి ఐలమ్మ,జయంతి సందర్భంగా ఉచిత సేవలు

**వృద్ధులకు, అందులకు, లెప్రసీ వ్యాధిగ్రస్తులకు, అనాధాలకు, క్షవరాలు చేయడం ఎంతో ఆనందం, రమేష్ ఆకుతోటపల్లి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ ప్రాంతంలో నైజాం నవాబు రజాకార్లు దొరల దేశ్ముకులకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో దున్నేవాడిదే భూమి అంటూ దొరలకు భూస్వాములకు నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి దున్నుతున్న పొలాలలో ఎర్రజెండాలు పాతి రైతాంగ సాయుధ పోరాటానికి ఊతమిచ్చిన తెలంగాణ తొలి మహిళ



సాకలి ఐలమ్మ ఆమె జయంతి సందర్భంగా కూకట్పల్లిలో గల శివానంద రియాబిలేషన్ సెంటర్లో ఉన్నటువంటి లెప్రసీ వ్యాధులకు కటింగ్ సేవింగ్ లు ఉచితంగా చేసి తన సేవాభావముతో చాకలి ఐలమ్మకు కృతజ్ఞత తెలుపుకున్నాడు రమేష్ కొడిచర్ల ఆకుతోటపల్లి, ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన గొప్ప మహిళా మూర్తి మహిళలోకానికి ఆదర్శవంతురాలని ఆ వీరనారి అడుగుజాడల్లో నేటి మహిళలు సమాజంలో జరుగుతున్న అనేక రుగ్మతులను ఎదిరించి పోరాడాలని రమేష్ కుడిచెర్ల ఆకుతోటపల్లి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల సందర్భంగా వినమ్ర నివాళులు తెలియజేస్తూ ఆ మహానుభావురాలి యొక్క జయంతి సందర్భంగా తన వంతు లెప్రసీ వ్యాధిగ్రస్తులకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉన్నదని తన ఆనందాన్ని వ్యక్తం చేసి సాకలి అయిలమ్మ కి ఘన నివాళు లర్పించారు.

# లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం






**అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం**

**వరంగల్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్వాతంత్ర సమరయోధుడిగా, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని,లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం అని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని వరంగల్ నగరం లోని కొత్తవాడ జంక్షన్ వద్ద వున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం హన్మకొండ ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్ ఎదురుగా పద్మశాలి పరపతి సంఘం జేఏసీ హన్మకొండ జిల్లా, పట్టణ ఆద్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఈగ మల్లేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త గా చరిత్రలో నిలిచారని, రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషి చేశారని, స్వాతంత్రోద్యమంలో మరియు నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని ఆయనను కొనియాడారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాం వ్యతిరేక మరియు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ నాయకులలో ముఖ్య ప్రముఖులు అని, నిఖార్సైన తెలంగాణ వాది అని , భావి తరాలకు బాపూజీ జీవిత చరిత్ర తెలిసే విధంగా పాఠ్యాంశాలలో పొందుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ముఖ్యంగా మన భారతదేశంలో టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ కేవలం ఒకే ఒక్క గుజరాత్ రాష్ట్రం లో నే నెలకొల్పబడినది. మన దక్షిణ భారత దేశం లో ఎక్కడా కూడా ఒక్క టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ లేనందున, మన తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా లో నెలకొల్పబడిన టెక్స్టైల్ పార్క్ లో కూడా పద్మశాలి చేనేత, జౌళి కార్మికుల పిల్లల చదువులకు ప్రత్యామ్నాయంగా టెక్స్టైల్ మరియు డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ ను నెలకొల్పాలని, యారన్ మరియు ముడి సరుకుల మీద కేంద్ర రాష్ట్రాలూ జిఎస్టి ని పూర్తిగా ఎత్తి వేసి పద్మశాలి కార్మికులకు తోడ్పాటు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆడెపు రవీందర్, గుండేటి నరేందర్, కుసుమ సతీష్, గోరంట్ల రాజు, బేతి అశోక్, బైరి శ్యామ్, తుమ్మ రమేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, సాయి చాంద్, వంగరి సూర్యనారాయణ, వైద్యం రాజగోపాల్, చెంద మల్లయ్య, దేవులపల్లి సదానందం, తుమ్మ శ్రీనివాస్, గుర్రం కోటేశ్వరరావు, దాసి చందర్, వంగరి సదానందం, హన్మకొండ, వరంగల్ పట్టణ పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులర్పించిన కలెక్టర్ :ఇలా త్రిపాఠి



**నల్లగొండ ,సెప్టెంబర్ 27 నీలగిరి (ఎక్స్ ప్రెస్ )**
నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన తెలంగాణ బాపూజీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు పాలన అధికారి మోతీలాల్ మరియు కలెక్టరేట్ సిబ్బంది పూల మాలలు వేసి ఘనముగా నివాళు లర్పించారు..


# దేవరకొండ సబ్ జైలు సందర్శించిన న్యాయ సేవ సెక్రటరీ



**దేవరకొండ,సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ సబ్ జైలు ను నల్లగొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ పురిషోత్తం సందర్శించారు.ఆయన వెంట సీనియర్ సివిల్ జడ్జి కే అనిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హరీష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, సురేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ వైనం పుష్పలత,మాడం రాములు మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పోరాట యోధుడికి ఘన నివాళి

**కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ**



**మహేశ్వరం, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను త్యాగం చేసిన యోధుడు బాపూజీ. బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక" అని శ్రీరాములు కొనియాడారు.అతిథులను పద్మశాలి సంఘం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో అనంతయ్య గౌడ్, కుండే వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, రాజు ముదిరాజ్, వనంపల్లి శ్రవణ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవీ శరన్నవరాత్రు



**ఎల్బీనగర్ , సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రాష్ట్రవ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని దుసరా నవరాత్రులు సందర్భంగా అర్ టి సి కాలనీ అంజమేయం స్వామి టెంపుల్ వనస్థలిపురం ఆకాష్ ( యూత్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో ప్రతిష్టించి మండపాల్లో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రవికుమార్ గుప్త అమ్మవారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేశారు.

# అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ ఐటీఐ వద్ద 43.36 కోట్లతో నిర్మించిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ"సాంకేతిక శిక్షణకు అర్థం ఉండాలంటే, మీరు ప్రత్యేక విభాగాల్లో సైంటిస్టులుగా ఎదగాలి" అని సూచించారు. టాటా మిషనరీ సహకారంతో 36.6 కోట్లతో నిర్మించిన ఈ కేంద్రం, రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 65 శిక్షణ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. ఏటీసీ నిర్మాణానికి 6.76 కోట్లు, మొత్తం 28.67 కోట్ల నిధులతో కేంద్రాలు ప్రారంభం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నల్లమల్ల ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మంత్రి

**–కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్లగొండ ,సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొండా లక్ష్మణ బాపూజీ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మనిషి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు నిజమైన ప్రజానాయకుడని మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ సాధించే వరకు ఏ పదవీ చేపట్టనని మాట ఇచ్చి ఆచరించిన మహనీయుడు.వారి మాటలు, చేతలు నేటి తరానికి స్ఫూర్తి ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం నేటి రోజున పేదవారి అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తోందని వారి స్ఫూర్తితోనే నేను కూడా మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ కోసం ఆమరణ దీక్ష చేశానని వారి ఆశయాలను సాకారం చేసే దిశగా కట్టుబడి ఉన్నాం అని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,అదనపు కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు




**దేవరకొండ,సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ కోర్టు ఆవరణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. ఈ బతుకమ్మ ఉత్సవాలకి సీనియర్ సివిల్ జడ్జి కే అనిత , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హరీష్ బాబు ,సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు ,మాడం రాములు, సురేష్ ,వనం పుష్పలత ఎల్ కనకదుర్గ, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది ఏపీపీ సంతోష్ రూపాంజలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో అభివృద్ధి కొనసాగాలి

– "తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ"

– ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భూపాలపల్లి పట్టణంలోని కేటీకే–1 ఇంక్లైన్, వోసీ–2 ప్రాజెక్టు ఆలయాల్లో దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సింగరేణి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ బాధితుల ధర్నా

-రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుంది

- సిపిఎం నేత ఎన్.రాజు



**రంగారెడ్డి, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
త్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ మార్పు డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు.
షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్, ఫరూఖ్‌నగర్, కొందుర్గు మండలాల నుంచి భీమారం, అయ్యవారిపల్లి, తంగేళ్లపల్లి, చెరుకుపల్లి, తుమ్మలపల్లి తదితర గ్రామాల రైతులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు.
"పేద రైతుల భూములు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం తీసుకోవడం అన్యాయమని, పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణం జరగాలి" అని సిపిఎం జిల్లా నాయకులు ఎన్.రాజు డిమాండ్ చేశారు.
90 శాతం మంది చిన్న, సన్నకారు రైతులు భూములు కోల్పోతున్నారని, న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.
ఈ ధర్నాలో సిపిఎం నాయకులు శ్రీను నాయక్, జగన్, రాజు, కురుమయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య, నగేష్, రాంజీ నాయక్, మంగ్య నాయక్, పూజారి సత్య, సుదర్శన్ రెడ్డి, యాదమ్మ, మణెమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఎం& హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి



**చించోడు, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. స్వస్త్ నారి –స్వశక్త్ పరివార్ స్పెషల్ హెల్త్ క్యాంప్ అనంతరం జరిగిన ఈ కార్యక్రమానికి షాద్నగర్ డివిజన్ డిప్యూటీ డిఎం & హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని సబ్‌సెంటర్ల ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కలిసి సంప్రదాయ బతుకమ్మను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకను హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు సమన్వయపరిచారు.

# బాపూజీ విగ్రహ ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు ఆవిష్కరించారు. "నిజాం వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బాపూజీ, తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన నిబద్ధత గల నాయకుడు" అని ఆమె పేర్కొన్నారు. చేనేత సహకార రంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో అచ్చంపేట జన గర్జనకు భారీగా తరలి రండి

**– అంకు సురేందర్**



**వంగూర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమావేశమై, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అచ్చంపేట పట్టణంలో నిర్వహించనున్న "అచ్చంపేట జన గర్జన" బహిరంగ సభ విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. వంగూర్ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ నుంచి వెయ్యిల సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కేటీఆర్ సేవా సమితి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ పిలుపునిచ్చారు. మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో బాధ్యతలు తీసుకొని సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు.

# కడ్తాల్ మండలంలో జడ్పీటీసి, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు..?




**కడ్తాల్, సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీలు, మండలాలలోని వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఎంపీడీవోలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. అదేవిధంగా మండలాల పరిధిలో ఎంపీటీసీలు, సర్పంచ్‌ల రిజర్వేషన్లను ఆర్డీవోలు నిర్ధారించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను నిర్ణయించగా.. 2024 లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వే ఆధారంగా బీసీల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిసింది.

**రిజర్వేషన్లు ఇలా...!**
ఎంపీపీ .. మహిళ జనరల్,
జడ్పీటీసీ .. బీసీ మహిళ
10 ఎంపిటిసి రిజర్వేషన్లు ఇలా..! 1. కడ్తాల్ 1 ( ఎస్సి మహిళ) 2. కడ్తాల్ 2 ( ఎస్టీ మహిళ ) 3. చరికొండ ( ఎస్టీ ) 4. చల్లంపల్లి ఎస్టీ ( జనరల్ ) 5. సాలార్ పూర్ ( ఎస్సి జనరల్ ) 6. ఎక్వైపల్లి ( బీసీ జనరల్ ) 7. ముద్విన్ ( బీసీ జనరల్ ) 8. రావిచెడ్ ( బీసీ మహిళ ) 9. కర్కల్ పహాడ్ ( బీసీ మహిళ) 10. మైసిగండి ( ఓసి జనరల్..? )

**సర్పంచి రిజర్వేషన్ ఇలా..?**
1.అనుమాస్ పల్లి ఎస్టీ జనరల్, 2.న్యమతపూర్ ఎస్టీ మహిళా 3.కర్కల్ పహాడ్ ఎస్టీ జనరల్ 4.కడ్తాల్ ఎస్సి జనరల్, 5. మద్రిపల్లి ఎస్సి జనరల్, 6.చల్లంపల్లి ఎస్సి మహిళ, 7. గోవిందాయపల్లి బీసీ మహిళ, 8 ముద్విన్ బీసీ మహిళ, 9. ఎక్వైపల్లి బీసీ జనరల్, 10. చరికొండ బీసీ జనరల్, 11.రావిచెడ్ బీసీ జనరల్, 12. మక్తమాధారం బీసీ మహిళ, 13. సాలార్ పూర్ ఓసి జనరల్, 14. వాసుదేవ్ పూర్ ఓసి జనరల్, 15.మైసిగండి ఓసి మహిళ, 16. బాలాజీ నగర్ తండా ఎస్టీ జనరల్, 17.గడ్డమీదితండా ఎస్టీ మహిళ, 18. గానుగుమర్ల తండా ఎస్టీ జనరల్, 19. గోవిందాయపల్లి తండా ఎస్టీ మహిళ, 20.కొండ్రిగానిబోడు తండా ఎస్టీ మహిళ,21.నార్లకుంటతండా ఎస్టీ జనరల్, 22. పల్లెచెలుక తండా ఎస్టీ మహిళ, 23. పెద్దవేములోనిబావితండ ఎస్టీ మహిళ, 24. రెక్యా తండా ఎస్టీ మహిళ

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఏ.టి.సి వర్చువల్ ప్రారంభం





**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ఐటీ టవర్స్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం (ఏ.టి.సి)ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.
రాష్ట్రవ్యాప్తంగా 65 ఐటీఐ కేంద్రాలను ఏ.టి.సిలుగా అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం, వాటిని ఒకేసారి ప్రారంభించింది. కరీంనగర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్లు అశ్విని, లక్ష్మీ కిరణ్ పాల్గొన్నారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 'టాటా సంస్థ సహకారంతో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తున్నాం. ఏ.టి.సి కోర్సులు ఉపాధికి దోహదపడతాయి" అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, టీజీఐసీ జోనల్ మేనేజర్ మహేశ్వర్, ఐటీఐ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# జెడ్.పి.టి.సి, ఎం.పి.పి రిజర్వేషన్ల ఖరారు

-పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ

- కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సీఈఓ శ్రీనివాస్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియ జరిగింది. 15 స్థానాలకు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మహిళ, జనరల్ రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్య, నిబంధనల ప్రకారం ఖరారు చేశారు. ఖరారైన వివరాలను ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా బాపూజీ 110వ జయంతి

**-'బాపూజీ విలువలు నేటి తరానికి ఆదర్శం"**
**- బండి సంజయ్**




**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ఉద్యమ యోధుడు, స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలో పలువురు నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ బైపాస్ వద్ద బాపూజీ విగ్రహానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీజేపీ ఓబీసీ మోర్చా నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం తన ఇంటినే త్యాగం చేసిన బాపూజీ, బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక. ఆయన నిజాయితీ, పట్టుదల, త్యాగం నేటి నాయకులకు మార్గదర్శకం" అని బండి సంజయ్ అన్నారు.బాపూజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమ ఆశయాలను కొనసాగించాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసాల రమేష్, గుజ్జ శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, మాసం గణేష్, దేవసాని సత్యనారాయణ, పోరెడ్డి శ్రీధర్, బుస అనిల్, ఓడ్నాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్ లాంగ్వేజి శిక్షణ అభినందనీయం

**-"ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి పనితీరు భేష్"**
**- శాంతి కుమారి**



**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి వైస్ చైర్‌పర్సన్ శాంతి కుమారి శుక్రవారం సందర్శించారు.
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నుంచి శిక్షణల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'సైన్ లాంగ్వేజి శిక్షణ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది, బధిర విద్యార్థుల తల్లిదండ్రులు, కమ్యూనికేషన్ అవసరమైన ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరం" అని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే రెండు బ్యాచీలకు శిక్షణ పూర్తయిందని, మరిన్ని బ్యాచీలకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో శిక్షణ నిర్వహిస్తున్న కలెక్టర్‌ను శాంతి కుమారి అభినందించారు. కేంద్రంలోని సౌకర్యాలు, శిక్షణ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

# మహిళా బ్లూ కోల్ట్స్ సేవలు ప్రారంభం

**-'విజిబుల్ పోలీసింగ్‌లో కీలక అడుగు"**
**- సీపీ గౌష్ ఆలం**



**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలను కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. జెండా ఊపి విధులను ప్రారంభించిన సీపీ, ఎంపికైన మహిళా పోలీసులకు ప్రభుత్వ స్కూటీలు అందజేశారు. "శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర కీలకం. బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డయల్ 100 సేవల్లో వీరి భాగస్వామ్యం వల్ల స్పందన వేగవంతం అవుతుంది" అని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో త్వరలోనే అన్ని ప్రాంతాల్లో మహిళా బ్లూ కోల్ట్స్ సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు.
మహిళల భద్రతకు, ప్రజలకు చేరువగా ఉండేందుకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడు ఏ.టి.సీ కేంద్రాలు ప్రారంభం






**యువతకు నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలు**

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐటీఐను ఆధునిక సాంకేతిక పరికరాలతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ.టి.సీ)గా మార్చి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కలిసి ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ?6.70 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ?45 కోట్ల విలువైన యంత్రాలు విద్యార్థుల శిక్షణ కోసం అందుబాటులోకి వచ్చాయి.
"ప్రతి జిల్లాలో యువతకు గ్లోబల్ నైపుణ్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పేర్కొన్నారు.



**పెద్దపల్లి:**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన ఏ.టి.సీ కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.
"ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రైవేటుకు ధీటుగా మారుతున్నాయి. పేద విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెడుతున్నారు" అని ఎమ్మెల్యే అన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రామగుండం:**
అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో 50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఏ.టి.సీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.
"ఐటీ, స్కిల్ డెవలప్మెంట్, రోబోటిక్స్ రంగాల్లో శిక్షణ ఇచ్చే ఈ కేంద్రం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది. ఇది రామగుండం అభివృద్ధికి మైలురాయి" అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మాజీ కార్పొరేటర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై గిరిజనుల ఆందోళన

**-రిజర్వేషన్ పేరుతో గిరిజనులకు అన్యాయం**
**- గుగులోతు తిరుపతి నాయక్**




**హుస్నాబాద్, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట గిరిజన సంఘాల నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. '2024 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వకుండా 2011 లెక్కలను ఆధారంగా తీసుకోవడం అన్యాయమని, గిరిజనులు, లంబాడీలు తీవ్రంగా నష్టపోతున్నారు" అని తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు తిరుపతి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.
"కేవలం ఓ వర్గానికి 42% రిజర్వేషన్ కేటాయిస్తూ, మిగతా వర్గాల హక్కులను కాలరాస్తున్నారు. ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధం" అని ఆరోపించారు.
"గిరిజనుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తాం. అవసరమైతే భారీ బహిరంగ సభలు నిర్వహించి, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం" అని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నూనవత్ మోహన్ నాయక్, రైనా నాయక్, మాలోతు మోహన్ నాయక్, సత్యం నాయక్, అనిల్ నాయక్, శ్రీను నాయక్, మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బతుకమ్మ సంబరాలు



**ఎలిగేడు, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగస్తులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఎమ్మార్వో యాకన్న ఎంపీడీవో భాస్కర్ రావు మాట్లాడుతూ. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప వేడుక బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గిరి, ఎంపీఓ కిరణ్, ఏపీఎం గీత, మెడికల్ ఆఫీసర్ నిస్సి క్రిస్టినా, వెటర్నరీ డాక్టర్ ఝాన్సీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి,, గ్రామపంచాయతీ మహిళా కార్యదర్శులు, మహిళా సంఘ సభ్యులు, ఉపాధి హామీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటన



**బుగ్గారం, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బుగ్గారం మండల కేంద్రంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పాల్గొన్నారు.
మొదట దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, గ్రామ పంచాయతీ వద్ద గౌడ సోదరులకు కటమయ్య కిట్లను పంపిణీ చేశారు.
తరువాత 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.
కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్దండలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**వెల్దండ, సెప్టెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అప్రమత్తంగా ఉన్న వెల్దండ పోలీసుల చర్యలతో సంఘవిద్రోహ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఎస్సై కురుమూర్తి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయని ప్రజలు పేర్కొన్నారు.
"పోలీసులు అప్రమత్తంగా ఉన్నప్పుడే శాంతి భద్రతలు నిలుస్తాయి" అని ప్రజలు అభినందించారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



**ఎలిగేడు, సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్వతంత్ర పోరాటం , నిరంకుశ పాలన వ్యతిరేక పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమం వరకు క్రియాశీల పాత్ర పోషించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోడూరు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మామిడాల రమేష్, నాయకులు పోరండ్ల కుమార్, మెరుగు రాజేశం, కట్ల ప్రకాష్, కోడూరు ఆంజనేయులు, ఎలిగేడు ప్రభుత్వ పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు అడ్డగుంట తిరుపతి గౌడ్ తదితల్లి పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో బతుకమ్మ సంబరాలు



**యాదాద్రి సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులు శనివారం బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ కరస్పాండెంట్ ధర పెల్లి ప్రవీణ్ కుమార్ కార్యదర్శి ధర్పల్లి నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మన తెలంగాణ ఆత్మను ప్రతిబందించే గొప్ప పండుగని పేర్కొన్నారు బతుకమ్మ అనేది స్త్రీలు జరుపుకునే పూల పండుగ అని పేర్కొన్నారు. బతుకమ్మలో స్త్రీ శక్తి, సాంప్రదాయం, సంస్కృతి, తెలంగాణ గౌరవం ప్రతిబింబిస్తాయి అని అన్నారు. శ్రీ చైతన్య ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్ మన తల్లులు పాడే బతుకమ్మ పాటలు మన చరిత్ర, మన సంస్కృతిని తరతరాలకి అందజేస్తున్నాయి. అందుకే ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పండుగ ప్రకటించింది అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండల్ రెడ్డి, సంతోష్, మురళి, శైలేష్, పసల బాలరాజు, రఫీ,శ్రీకాంత్, దీపిక, హారికభవిత, అనూష, మమత, శ్రీలత పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో 11 ఏళ్ల బాలుడు పిటిషన్



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల విధానాన్ని సవాలు చేస్తూ, ఓ 11 ఏళ్ల బాలుడు ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీఎం శ్రీ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పరీక్షలు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009 స్ఫూర్తికి విరుద్ధమని జన్మేశ్ తన పిటిషన్‌లో స్పష్టం చేశాడు. తాను 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నానని, జులై 23న ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు సెప్టెంబర్ 13న పరీక్ష కూడా రాశానని తెలిపాడు. ఈ ప్రవేశ పరీక్షల విధానం వల్ల పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేసి, పరీక్షలకు బదులుగా లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పించాలని కోరాడు. కాగా, ఇటీవల ఢిల్లీలో భారీగా స్కూల్స్ ఫీజులు పెరిగిన విషయం తెలిసిందే. ఈ స్కూల్ ఫీజులను ఒక్కసారిగా పెంచడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా స్కూల్ ఎదుట బైఠాయించి నిరసనలు వ్యక్తం చేశారు. రేఖాగుప్తా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు రోజులు ఆందోళనలు మిన్నంటాయి. దీంతో తల్లిదండ్రుల డిమాండ్లకు తలొగ్గి అనధికారంగా ఫీజులు పెంచిన పాఠశాలలపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. కానీ బీజేపీ ప్రభుత్వాన్ని ఆయా పాఠశాలలు బేఖాతరు చేశాయని..సుప్రీంకోర్టులో పదకొండేండ్ల బాలుడు వేసిన పిటిషన్ ద్వారా తెటతెల్లమవుతుంది.

## జన్మహక్కు పౌరసత్వానికి ముగింపు పలకండి

అమెరికా సుప్రీంకోర్టును కోరిన ట్రంప్



**వాషింగ్టన్ సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
జన్మహక్కు పౌరసత్వాన్ని రద్దు చేయడానికి తాను చేసిన ప్రయత్నం చట్టబద్ధమా కాదా అనే విషయాన్ని సమీక్షించాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ దేశ సుప్రీంకోర్టును కోరారు. జన్మహక్కు పౌరసత్వానికి ముగింపు పలకాలని అభ్యర్థించారు. తద్వారా ఓ పెద్ద రాజ్యాంగపరమైన పోరుకు ఆయన నాంది పలికారు. జన్మహక్కు పౌరసత్వాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా ట్రంప్ గతంలో ఎగ్జిక్యూటివ్ ఆదేశం జారీ చేశారు. అయితే దీనిని అమెరికాలోని రెండు దిగువ కోర్టులో కొట్టివేశాయి. దీనిని సవాలు చేస్తూ న్యాయ శాఖ సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. జనవరిలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే ట్రంప్ ఈ ఆదేశంపై సంతకం చేశారు. తల్లిదండ్రులలో కనీసం ఒకరు అమెరికా పౌరుడు లేదా పౌరురాలు కాకపోయినా లేదా చట్టబద్ధంగా శాశ్వతంగా దేశంలో నివసించకపోయినా వారికి అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వాన్ని నిరాకరించాలని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ప్రభుత్వ సంస్థలను ట్రంప్ ఆదేశించారు.దిగువ కోర్టులు ఇచ్చిన రూలింగ్ సరిహద్దు భద్రతను పట్టించుకోలేదని, అర్హత లేని వేలాది మందికి పౌరసత్వాన్ని పొడిగించిందని న్యాయ శాఖకు చెందిన న్యాయవాదులు తెలిపారు. కాగా ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశాన్ని వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలలో పలు కేసులు దాఖలయ్యాయి. ట్రంప్ ఆదేశం అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణను ఉల్లంఘిస్తోందని పిటిషనర్లు వాదించారు.

# లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి


కొండా లక్ష్మణ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించిన వన్నాల శ్రీరాములు,డాక్టర్ వన్నాల వెంకట రమణ




**వరంగల్, సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
:స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కృషి చేసిన ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు పాయల్ శంకర్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరై కొండా లక్ష్మణ బాపూజీ చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పాయల్ శంకర్,ఆనంద్ గౌడ్ , వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చేనేత కార్మికులు కీలక పాత్ర పోషించారు.ఆర్థికంగా వెనుకబడిన చేనేత కార్మికులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతో సాధ్యం అని తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవడానికి, ఉద్యమానికి తమ మద్దతును తెలుపుతూ ఉద్యమంలో పాల్గొనడం ద్వారా తమ ఉనికిని చాటుకున్నారు. ఉద్యమానికి గ్రామీణ ప్రాంతాల నుండి మద్దతును అందించడంలో సహాయపడ్డారు.తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో కొండా లక్ష్మణ బాపూజీ పాత్ర చాలా కీలకమైనదని, తెలంగాణ రాష్ట్రం అవతరించేంతవరకు బాపూజీ పోరాట ప్రతిమను ప్రదర్శించారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం బీసీ వర్గాల వారిని ఏకం చేసి అనేక నిరసనలు, ఉద్యమాలు, మేధోపరమైన చర్చల్లో బాపూజీ పాల్గొన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

(మొదటి తరువాయి)




తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# దేశంలో తగ్గుతున్న బాల్య వివాహాలు..!

-జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నివేదికలో కీలక విషయాలు..!



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
దేశంలో బాల్య వివాహాలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదల చేసిన 'టిప్పింగ్ పాయింట్ టు జీరో: ఎవిడెన్స్ టువార్డ్స్ ఎ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా' నివేదిక ప్రకారం బాలికల్లో బాల్య వివాహాల రేటు 69 శాతం తగ్గింది. అలాగే, అబ్బాల్లో ఈ రేటు 72 శాతం పడిపోయిందని నివేదిక తెలిపింది. అత్యధికంగా అసోంలో బాల్య వివాహాల రేటు అత్యధికంగా 84శాతం తగ్గింది. ఈ సందర్భంగా సంస్థ అసోం సీఎం హిమంత బిశ్వ శర్మను 'చాంపియన్స్ ఆఫ్ చేంజ్' అవార్డుతో స్కరించింది.న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదల చేసిన ఈ నివేదికను ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ సెంటర్ ఫర్ లీగల్ యాక్షన్ అండ్ బిహేవియరల్ చేంజ్ ఫర్ చిల్డ్రన్ తయారు చేసింది.బాల్య వివాహాలను నిరోధించడంలో అరెస్టులు, ఎఫ్ఐఆర్‌లు వంటి చట్టపరమైన చర్యలు ప్రభావవంతంగా పని చేశాయని నివేదిక పేర్కొంది. అసోం తర్వాత మహారాష్ట్ర, బిహార్‌లో 70శాతం, రాజస్థాన్‌లో 66శాతం, కర్నాటకలో 55శాతం తగ్గినట్లు నివేదిక తెలిపింది. గత మూడు సంవత్సరాల్లో బాల్య వివాహాల రేటులో అపూర్వమైన తగ్గుదల నమోదైందని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ ప్రయత్నాలతోనే ఇది సాధ్యమైందని నివేదిక తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో 99శాతం మంది భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రచారం గురించి ప్రభుత్వేతర సంస్థలు, పాఠశాలలు, పంచాయితీల అవగాహన ప్రచారాల ద్వారా విన్నామని, తెలుసుకున్నామని పేర్కొన్నారు. 2019-21 వరకు దేశంలో ప్రతి నిమిషానికి మూడు బాల్య వివాహాలు జరిగాయని, ప్రస్తుతం రోజుకు మూడు కేసులు మాత్రమే నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. నేడు బాల్య వివాహాలకు సంబంధించిన చట్టాల గురించి దాదాపు అందరికీ తెలుసునని.. కొద్ది సంవత్సరాల్లోనే ఇది ఊహించలేని మార్పు అని నివేదిక చెప్పింది. 2030 నాటికి బాల్య వివాహాలను నిర్మూలించడానికి కేంద్రం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తుండగా.. పలు ఎన్‌జీవోలు కీలక పాత్ర పోషించినట్లుగా తెలిపింది. ఈ సందర్భంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు మాట్లాడుతూ భారతదేశం నేడు బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా అడుగులు వేస్తోందని.. ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడమే కాదు.. అనివార్యమని కూడా తాము ప్రపంచానికి నిరూపించామన్నారు. ఇది కేవలం భారతదేశం విజయం కాదని.. ప్రపంచానికి ఒక బ్లూప్రింట్‌గా పేర్కొన్నారు. అయితే, సర్వే చేసిన అన్ని రాష్ట్రాల్లో 31శాతం గ్రామాల్లో 6-18 సంవత్సరాల వయసుగల బాలికలు పాఠశాలలకు వెళ్తున్నారని.. కానీ, గణనీయమైన అసమానతలు గమనించినట్లుగా నివేదిక తెలిపింది. మహారాష్ట్రలో బాలికలు 51శాతం గ్రామాల్లో పాఠశాలలకు వెళ్తుండగా.. బిహార్‌లో అందరూ బాలికలు 9శాతం గ్రామాల్లో మాత్రమే పాఠశాలలకు హాజరవుతున్నారు. 88శాతం పేదరికం, 47శాతం మౌలిక సదుపాయాల కొరత, 42శాతం భద్రత, 24శాతం రవాణాలేకపోవడం బాలికల విద్యకు ప్రధాన అడ్డంకులుగా నివేదిక తెలిపింది. 91శాతం మంది పేదరికం, 44శాతం మంది భద్రతను బాల వివాహానికి కారణాలుగా పేర్కొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ప్రత్యేకంగా జాతీయ దినోత్సవం కార్యక్రమం నిర్వహించాలని నివేదిక సిఫారసు చేసింది. ఈ నివేదిక ఐదు రాష్ట్రాల్లోని 757 గ్రామాల నుంచి సేకరించి డేటా ఆధారంగా రూపొందించారు. దేశంలోని విభిన్న సామాజిక-సాంస్కృతిక సందర్భాలను ప్రతిబింబించేలా రాష్ట్రాలు, గ్రామాలు ఉండేలా చూసుకున్నారు. ఈ సర్వే మొదట ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, నర్సులు, పంచాయతీ ఉద్యోగుల నుంచి డేటాను సేకరించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా 'చైల్డ్ మ్యారేజ్-ఫ్రీ వరల్డ్: బిల్డింగ్ ది కేస్ ఫర్ ప్రివెన్షన్, ప్రొటెక్షన్ అండ్ ప్రాసిక్యూషన్' అనే ఈ ఉన్నత స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. రిపబ్లిక్ ఆఫ్ సియెర్రా లియోన్ ప్రథమ మహిళ మరియు ఐక్యరాజ్యసమితికి సియెర్రా లియోన్ శాశ్వత మిషన్ అయిన ఓఏఎఫ్ఎల్ఏడీ చైర్‌పర్సన్ డాక్టర్ ఫాతిమా మౌడా బయో కెన్యాతో కలిసి, వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్, జస్టిస్ ఫర్ చిల్డ్రన్ వరల్డ్‌వైడ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బిజినెస్

## టారిఫ్‌తో వృద్ధికి ముప్పే

**–క్రిసిల్ ఇంటెలిజెన్స్ వెల్లడి**




కోల్‌కతా, సెప్టెంబర్ 27

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలతో భారత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దేశీయ ఫార్మా ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఫార్మా రంగ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ప్రతీకార సుంకాలతో దేశీయ వృద్ధిరేటు కూడా ఢీలా పడే ప్రమాదం ఉన్నదని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అనుబంధ సంస్థయైన క్రిసిల్ ఇంటెలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. సెప్టెంబర్ నెలకుగాను విడుదల చేసిన రిపోర్ట్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. దేశీయ వినిమయం భారీగా పుంజుకున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు ఢీలా పడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించింది.

**పెట్టుబడులపై కూడా..**

దేశీయ వస్తువులపై ట్రంప్ టారిఫ్ బాంబు వేయడంతో ఇప్పటికే ఢీలా పడిన పరిశ్రమ రంగాలు తాజాగా సుంకం విధించడంతో ఫార్మా రంగ సంస్థలపై తీవ్ర స్థాయిలో ప్రభావం చూపనున్నదని తన నివేదిక వెల్లడించింది. దీంతోపాటు దేశీయంగా పెట్టుబడులు పెట్టేవారు వెనుకంజ వేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అయినప్పటికీ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, వడ్డీరేట్ల కోతల ద్వారా దేశీయ వినిమయం పుంజుకోనుండటంతో వృద్ధికి బాటలు వేయనున్నదని అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత వృద్ధిరేటు ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి 7.8 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 7.4 శాతం కంటే ఇది అధికం. అలాగే ధరల సూచీ 3.5 శాతానికి తగ్గుముఖం పట్టడంతో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించడానికి వీలు పడనున్నదని, దీంతో వృద్ధి మరింత పరుగులు పెట్టే అవకాశాలు కూడా ఉన్నాయని తన నివేదికలో వెల్లడించింది. అధిక వర్షపాతం ప్రభావాన్ని ఇంకా పూర్తిగా అంచనావేయనప్పటికీ, ఆరోగ్యకరమైన వ్యవసాయ వృద్ధితో ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుందని భావిస్తున్నట్టు వెల్లడించింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, కమోడిటీ ఉత్పత్తులు కూడా చౌక కావడం కూడా కలిసిరానున్నదని పేర్కొంది.

## అస్సలు తగ్గేదేలే.. హైదరాబాద్, విజయవాడలో బంగారం తులం ధర ఎంతుందో తెలుసా..?

బంగారం ధర రోజు రోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తోంది. పసిడి ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి రికార్డు స్థాయిలో లక్షా 15 వేల మార్క్ దాటి.. ఆల్ టైం హైకి చేరుకుంది. అయితే.. వెండి ధరలు కూడా పసడి బాటలోనే కొనసాగుతోంది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చోటుచేసుకుంటాయి.. అయితే.. కొన్నిసార్లు ధరలు పెరిగితే.. మరికొన్ని కొన్నిసార్లు తగ్గుతాయి.. అయితే.. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులతో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. తాజాగా కూడా పసిడి, వెండి ధరలు పెరిగాయి.. సెప్టెంబర్ 27, 2025, శనివారం ఉదయం ఆరుగంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు **ఎలా ఉన్నాయో చూడండి..**




24 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.10 మేర పెరిగి.. ధర రూ.1,14,890 గా ఉంది.

22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.10 మేర పెరిగి. ధర రూ.1,05,310 కి చేరుకుంది.

వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,43,100 గా ఉంది.

అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,14,890 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,310 ఉంది. కిలో వెండి ధర రూ.1,53,100 గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,14,890 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,310 ఉంది. కిలో వెండి ధర రూ.1,53,100 గా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,15,040, 22 క్యారెట్ల ధర రూ.1,05,460 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,43,100 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,14,890, 22 క్యారెట్ల ధర రూ.1,05,310 ఉంది. వెండి ధర కిలో రూ.1,43,100 ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,15,100 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,05,510 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,53,100 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,14,890, 22 క్యారెట్ల ధర రూ.1,05,310 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,42,500 ఉంది.

## మహీంద్రా పండుగ ఆఫర్ రూ.2.5 లక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27

మహీంద్రా అండ్ మహీంద్రా పండుగ ఆఫర్‌ను ప్రకటించింది. జీఎస్టీ ప్రయోజనంతోపాటు పండుగ రాయితీని కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లను రూ.2.5 లక్షల తగ్గింపుతో విక్రయిస్తున్నది. వీటిలో 3ఎక్స్‌వో ధర రూ.2.56 లక్షల వరకు తగ్గించిన సంస్థ.. థార్ మాడల్ ధరను రూ.1.5 లక్షలు కోత పెట్టిం ది.ప్రస్తుత పండుగ సీజన్‌లో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకా రం చుట్టిన సంస్థ.. రాయితీలను తెరపైకి తీసుకొచ్చింది. థార్ రూ.12.25 లక్షల ప్రారంభ ధరతో లభిస్తుండగా, ఎక్స్‌యూవీ700 రూ.13.66 లక్షల ధరతో లభిస్తున్నది. అలాగే రాక్స్ మాడల్‌పై రూ.1.33 లక్షల రాయితీ ఇస్తున్నది.



## ఆసియా కప్‌లో ఫ్లాప్ షో.. సూర్యకు గవాస్కర్ సలహా ఇదే..!

ఆసియా కప్‌లో భారత జట్టు అజేయంగా ఫైనల్ ఆడబోతోంది. లీగ్ దశ, సూపర్ –4దశలో పాకిస్థాన్‌ను ఓడించిన టీమిండియా మరోసారి దాయాదిని నిలువరించేందుకు సిద్ధమవుతోంది. బ్యాటింగ్ విభాగం అదరగొడుతున్నా.. బౌలింగ్, ఫీల్డింగ్ మరీ దారుణంగా ఉండడమే అందరినీ కలవరపరుస్తోంది. మరీ ముఖ్యంగా టీ20 స్పెషలిస్ట్ అయిన సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్ అందరినీ కలవరపరుస్తోంది. మిస్టర్ 360గా పేరొందిన సూర్య.. ఈ టోర్నీలో మాత్రం మూడు మ్యాచుల్లోనూ దారుణంగా విఫలమయ్యాడు. ఒకప్పుడు పొట్టి ఫార్మాట్‌లో ఓ వెలుగు వెలిగిన సూర్య ఫైనల్లో మెరవాలని అందరూ ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెటరన్ సునీల్ గవాస్కర్ భారత సారథికి విలువైన సలహా ఇచ్చాడు.హ్యాండ్ షేక్ వివాదం ప్రభావం కావొచ్చు సూర్య మునపటిలా తనదైన షాట్లు ఆడలేకపోతున్నాడు. చివరి సూపర్ –4 మ్యాచ్‌లో లంకపై 12 బంతుల్లో 11 రన్స్ మాత్రమే చేశాడు.. మొత్తానికి ఐదు ఇన్నింగ్స్‌ల్లో 23.66 సగటుతో 71 రన్స్ సాధించాడంతే. టోర్నీ ఆరంభం నుంచి అభిషేక్ ఉతికేస్తున్నా.. ఫైనల్లో అతడు విఫలమైతే కీలక ఇన్నింగ్స్ ఆడాల్సిన బాధ్యత సూర్య మీద పడుతుంది.



అందుకే.. అతడికి గవాస్కర్ ఓ సలహా ఇచ్చాడు. 'సూర్య క్లాస్ ప్లేయర్ అనడంలో ఏ సందేహం లేదు. అతడిని నా సలహా ఏంటంటే.. రాగానే షాట్లకు ప్రయత్నించకుండా నాలుగైదు బంతుల్ని ఆడి చూడాలి.పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఆపై పిచ్ పేస్‌కు అనుకూలిస్తుందా?, బంతి బౌన్స్ అవుతుందా? బాగా టర్న్ అవుతుందా? అనేవి గమనించి బ్యాట్‌కు పని చెప్పాలి. అందుకే.. సూర్య క్రీజులోకి వచ్చిన వెంటనే తన సహజమైన ఆటకు తెరతీయకుండా.. ఓపికగా ఉండాలి. కాస్త కుదురుకున్నాడంటే అతడు తనదైన స్టయిల్లో విధ్వంసం సృష్టించకుండా ఎవరూ ఆపలేరు' అని సన్నీ అన్నాడు.

**పసలేని బౌలింగ్‌తో..**

ఫైనల్‌కు ముందు చివరి సూపర్ 4 మ్యాచ్‌తో భారత జట్టులోని ఫీల్డింగ్, బౌలింగ్ ప్రదర్శన లోపాలు తెలిసొచ్చాయి. ఓపెనర్ అభిషేక్ శర్మ(61), తిలక్ వర్మ(49 నాటౌట్)ల మెరుపులతో శ్రీలంకకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా.. పసలేని బౌలింగ్‌తో మ్యాచ్ చేజార్చుకునే పరిస్థితి ఎదురైంది. ఇదే తీరు ఫైనల్లోనూ కొనసాగితే పాకిస్థాన్ లాభపడే అవకాశముంది. అందుకే.. లంకతో మ్యాచ్ టీమిండియాకు మేల్కొలుపు లాంటిది అంటున్నాడు గవాస్కర్.

ఫైనల్‌కు ముందు కఠినమైన మ్యాచ్ ఎదురవ్వడం మంచిదే. తేలికగా గెలవాల్సిన మ్యాచ్ సూపర్ ఓవర్ వరకూ వెళ్లడం.. భారత జట్టు మరింత మెరుగవ్వడానికి దోహదపడుతుంది' అని సన్నీ వివరించాడు. సెప్టెంబర్ 28న దుబాయ్ వేదికగా భారత్, పాక్ మధ్య టైటిల్ పోరు జరుగనుంది. ఆసియా కప్ చరిత్రలో మొట్టమొదటిసారి దాయాదులు ఫైనల్ల్ తలపడుతుడడంతో ఫలితంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# స్పోర్ట్స్

## సాఫ్ చాంప్ భారత్




కొలంబో

సాఫ్ అండర్–17 చాంపియన్‌షిప్‌లో భారత్ ఏడోసారి టైటిల్ విజేతగా నిలిచింది. శనివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో భారత్ 4–1(పెనాల్టీ షూటౌట్) తేడాతో బంగ్లాదేశ్‌పై అద్భుత విజయం సాధించింది. తొలుత నిర్ణీత సమయంలో ఇరు జట్ల మధ్య స్కోరు 2–2తో సమమైంది.చివరి నిమిషం నువ్వానేనా అన్నట్లు సాగిన తుదిపోరులో భారత్ తరఫున దల్లామన్ గాంగ్టె(4ని), అజ్లాన్‌షా(38ని) గోల్స్ చేశారు. అయితే ఆఖరి నిమిషంలో బంగ్లా గోల్‌తో స్కోరు సమం కావడంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది.

## నేడు ఆసియాకప్ ఫైనల్

**తొలిసారి టైటిల్ పోరులో దాయాదులు**

**జోరుమీదున్న టీమ్‌ఇండియా**

**ఒత్తిడిలో పాకిస్థాన్**

ఆసియాకప్‌లో ఆఖరి పోరుకు రంగం సిద్ధమైంది. ఆదివారం దుబాయ్ వేదికగా చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ముఖాముఖి పోరులో తలపడబోతున్నాయి. టోర్నీ 41 ఏండ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారి టైటిల్ పోరులో బరిలోకి దిగుతున్న దాయాదులు అమీతుమీ తేల్చుకునేందుకు సర్వశక్తులతో సమాయత్తమయ్యాయి. ఇప్పటికే రెండుసార్లు పాక్‌ను పాతరేసిన భారత్..ముచ్చటగా మూడోసారి మట్టికరిపించాలన్న పట్టుదలతో ఉంది. పరాజయాలకు ప్రతీకారం కోసం పాక్ కదన కుతుహలంతో ఉన్నది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలోఆసియా పోరు ప్రతిష్టాత్మకంగా మారింది.పాక్‌పై తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు భారత్ కసితో ఉంటే..తమదైన రోజున ఎంతటి ప్రత్యర్థినైనా ఓడిస్తామని పాక్ బీరాలు పలుకుతున్నది. ఆసియాకప్‌ను ఇప్పటికే



'షేక్‌హ్యాండ్' ఓ కుదుపు కుదుపగా హరిస్ రవూఫ్, ఫర్హాన్ రెచ్చగొట్టే విన్యాసాలు పుండు మీద కారం చల్లినట్లు ఉంది. అసలు పాక్ తమకు ప్రత్యర్థి కాదని కెప్టెన్ సూర్యకుమార్ తీసిపారేయగా, దీటైన బదలు ఇస్తామని ప్రత్యర్థి సవాలు విసురుతున్నది. ఈ నేపథ్యంలో సండే బ్లాక్‌బస్టర్ దసరా ధమాకాగా మారనుంది.

దుబాయ్: ఆసియాకప్‌లో భారత్‌ది అప్రతిహత జైత్రయాత్ర. 1984లో మొదలైన ఆసియా టోర్నీ ప్రస్థానంలో టీమ్‌ఇండియాదే స్పష్టమైన ఆధిపత్యం. ఇప్పటికి ఎవరికి అందని రీతిలో రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు టైటిల్ దక్కించుకున్న టీమ్‌ఇండియా తొమ్మిదోసారి టైటిల్‌పై కన్నేసింది. మరోవైపు మనకు పూర్తి భిన్నంగా రెండంటే రెండు సార్లు టైటిల్ గెలిచిన పాక్..భారత్‌కు దీటైన పోటీనిచ్చేందుకు తహతహలాడుతున్నది. ఆదివారం ఇరు జట్ల మధ్య ఆసియా కప్ ఫైనల్ పోరు జరుగనుంది. టోర్నీలో అపజయమెరుగని భారత్ ఓవైపు అయితే, పడుతూ లేస్తూ సాగుతున్న ప్రయాణం పాక్‌ది. కానీ అనిశ్చితికి మారుపేరైన టీ20లో ఆ రోజు ఎవరు బాగా ఆడితే వారిదే విజయం. పాక్‌తో 15 టీ20ల్లో 12 సార్లు భారత్ గెలువడం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచేది కాగా, ప్రత్యర్థికి ఒకింత ఒత్తిడి చేకూర్చేదే. శ్రీలంకతో ఆఖరి సూపర్–4 పోరులో టీమ్‌ఇండియా అద్భుత ప్రదర్శన కనబరచడం ఫైనల్‌కు ముందు మన సన్నాహాన్ని మరింత మెరుగుపర్చింది. మరోవైపు టోర్నీలో నిలువాలంటే తప్పక గెలువాల్సిన పరిస్థితుల్లో పాక్ వరుస విజయాలతో ఫైనల్ చేరింది. బలాల పరంగా చూస్తే భారత్‌దే ఆధిపత్యం కనిపిస్తున్నప్పటికీ పాక్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు.

**జట్ల అంచనా**

భారత్: అభిషేక్, గిల్, సూర్యకుమార్(కెప్టెన్), తిలక్, శాంసన్, హార్దిక్, శివమ్‌దూబే, అక్షర్, కుల్దీప్, వరుణ్, బుమ్రా.

పాకిస్థాన్: ఫర్హాన్, జమాన్, అయూబ్, హుస్సేన్, నవాజ్, సల్మాన్(కెప్టెన్), అష్రఫ్, హరిస్, అఫ్రిదీ, రవూఫ్, అబ్రార్.